19 నుంచి అరుణాచలగిరికి ప్రత్యేక బస్సు

హనుమకొండ చౌరస్తా, జూలై 7 : తమిళనాడులోని అరుణాచలగిరికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును వరంగల్-1 డిపో ఏర్పాటు చేసిందని వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. జూలై 19న మధ్యాహ్నం 3 గంటలకు హనుమకొండ బస్‌స్టేషన్ నుంచి బస్సు బయలుదేరుతుందని 20న ఉదయం 6 గంటలకు ఆంధ్రప్రదేశ్ కాణిపాకం చేరుకుంటుందని, ఒంటి గంటకు వెల్లూరులోని మహాలక్ష్మి అమ్మవారి దర్శనం, రాత్రి 7 గంటలకు అరుణాచలం చేరుకుంటుందని చెప్పారు. అరుణాచలేశ్వరస్వామి వారి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత 21న అక్కడి నుంచి బయలుదేరి 22న ఉదయం జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నిధికి చేరుకుంటుందని, అక్కడ దర్శనానంతరం హనుమకొండకు చేరుకుంటుందన్నారు. టూర్ ప్యాకేజీ ధర పెద్దలకు రూ.4,500, పిల్లలకు రూ.2,500 సంస్థ నిర్ణయించిందన్నారు. సంస్థ అధికారిక వెబ్‌సైట్ tsrtconline.in లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చని, ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోనూ బుక్ చేసుకోవచ్చన్నారు. పూర్తి సమాచారం కోసం 98663 73825, 7382855492 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

పెళ్లి కావడం లేదని యువకుడి ఆత్మహత్య

పరకాల, జూలై 7 : పెళ్లి కావడం లేదని మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని నాగారం గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చెక్క సరోజనకు ఇద్దరు కుమారులు. హైదరాబాద్‌లో ప్రైవేట్ జాబ్ చేస్తూ జీవనం గడుపుతున్నారు. సరోజన హైదరాబాద్‌లో ఉండగానే చిన్న కుమారుడు చెక్క బాబు (27) ఈ నెల 5న ఇంట్లో డ్యూటీకి వెళ్తున్నానని చెప్పి బయటికెళ్లాడు. సరోజన స్వగ్రామం నాగారానికి వచ్చే సమయంలో బాబుకు ఫోన్ చేయగా కలువలేదు. 6వ తేదీ రాత్రి 11గంటలకు నాగారం గ్రామానికి చేరుకుని ఇంట్లోకి వెళ్లడానికి ప్రయత్నించగా, లోపలి నుంచి గడియ పెట్టి ఉంది. ఇంటి పక్కవారి సాయంతో తలుపులు తెరువగా, బాబు దూలానికి ఉరి వేసుకుని విగతజీవిగా కనిపించాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

కేంద్రం విభజన హామీలు నెరవేర్చాలి

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

భీమదేవరపల్లి, జూలై 7 : కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని ముల్కనూరులో సీపీఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం ఉట్కూరి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న తెలుగు రాష్ట్రాల సమస్యల పరిష్కారం కోసం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చొరవ తీసుకోవడం హర్షణీయమన్నారు. విభజన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. తెలంగాణకు రావాల్సిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, యువత ఉపాధి కోసం భారీ పరిశ్రమలు తదితర హామీలను అమలుచేయాలన్నారు. తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, ప్రైవేట్ పరం చేయబోమని ఎన్నికల ముందు చెప్పి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్లు పిలవడం సరికాదన్నారు. ఇక్కడి సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే టెండర్లు ఆహ్వానిస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి ముకుతాడు వేసేలా గట్టి ప్రతిపక్షం ఏర్పాటైందని, గతంలో వలె మోదీ నిరంకుశ, నియంతృత్వ పాలనకు కాలం చెల్లిందన్నారు. దేశంలో మతం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్న బీజేపీ, ఏన్డీఏ కూటమి ఆగడాలను అరికట్టేందుకు వామపక్ష లౌకిక శక్తులను కాంగ్రెస్ కూటమి కలుపుకుపోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడు మాసాలు అయిందని, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాపాలన దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలన్నారు. రైతు భరోసా కౌలు రైతులకు సైతం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

19 నుంచి ఆందోళనలు

పేదలకు ఇళ్లు, ఇంటిస్థలాలను ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19వ తేదీ నుంచి ఆందోళనలు చేపడుతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. 19న తహసీల్దార్ కార్యాలయాల ఎదుట, 26న కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు నిర్వహిస్తామని వెల్లడించారు. వచ్చే నెల 22, 23, 24వ తేదీల్లో సీపీఐ పార్టీ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయ సారథి, నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, నాయకులు సిరబోయిన కర్ణాకర్, అదరి శ్రీనివాస్, మోతె లింగారెడ్డి, మద్దెల ఎల్లేశ్, తోట భిక్షపతి, కర్రె లక్ష్మణ్, మునిగాల భిక్షపతి, బాషబోయిన సంతోష్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **KOMALLA YAKAIAH** (Old Name), H.No. :11-12-613, Road No. 13 B, 'O" City, Warangal Dist. -506002, T.S., have changed as **KOMANDLA YAKUB REDDY** (New Name) for all purposes.
NTW-17145

CHANGE OF NAME

★I, **KOMALLA DEVENDER** (OLD NAME), H.No. :11-12-613, Road No. 13 B, 'O" City, Warangal Dist. -506002, T.S., have changed as **KOMANDLA DEVENDER REDDY** (New Name) for all purposes.
NTW-17145

CHANGE OF NAME

★I, **KOMALLA UPENDRA** (Old Name), H.No. :11-12-613, Road No. 13 B, 'O" City, Warangal Dist.-506002, T.S., have changed as **KOMANDLA UPENDRA** (New Name) for all purposes.
NTW-17145

CHANGE OF NAME

★I, **KOMALLA SARITHA** (Old Name), H.No. :11-12-613, Road No. 13 B, 'O" City, Warangal Dist.-506002, T.S., have changed as **KOMANDLA SARITHA** (New Name) for all purposes.
NTW-17145

CHANGE OF NAME

★I, **MOHAMMED MAHEBOOB, S/o. SAYAB ALI,** R/o. H.No. 11-23-1794, Ekashila Nagar, LB Nagar, Warangal, T.S.,-506002, India. have changed my name to **MOHAMMED MAHABOOB** and solemnly declare.
NTW-00

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బాల్యానికి బాసట

- ఈ నెల 31 వరకు ఆపరేషన్ ముస్కాన్
- ఇప్పటి వరకు 1,397 మందికి విముక్తి
- చిన్నారుల మోముల్లో చిరునవ్వులు అంబించడమే లక్ష్యం
- గుర్తింపునకు ప్రత్యేక బృందాల ఏర్పాటు

హనుమకొండ, జూలై 7 : పిల్లలు బడిలో ఉండాలి.. పెద్దలు పనిలో ఉండాలి.. అప్పుడే బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు పడుతాయి. నిరక్షరాస్యత, పేదరికం, అవగాహనలేమితో తల్లిదండ్రులు పిల్లలను పనిలో పెడుతుండడంతో బాల్యం బందీ అవుతోంది. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలనే లక్ష్యంతో బాలల పరిరక్షణ విభాగం ఏర్పాటు చేసి ఏటా జనవరిలో ఆపరేషన్ స్మైల్, జూలైలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు చేపడుతున్నది. తప్పిపోయిన, భిక్షాటన చేస్తున్న, ప్రమాదకర ప్రదేశాల్లో పనిచేసే పిల్లలను గుర్తించి అధికారులు రక్షణ కల్పిస్తున్నారు. ఈనెల 1 నుంచి 31వ తేదీ వరకు ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఐసీడీఎస్, పోలీస్, కార్మిక, ఫ్యాక్టరీ తదితర శాఖల సమన్వయంతో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్‌లైన్ ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది.

ఇప్పటి వరకు 1397 మందికి విముక్తి

2015 నుంచి దశలవారీగా ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది పిల్లలకు విముక్తి కల్పించారు. తెలంగాణ పోలీస్ చైల్డ్ అండ్ విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో దర్పణ్ యాప్ ద్వారా మిస్సింగ్ చిల్డ్రన్‌ను ట్రేస్ అవుట్ చేస్తున్నారు. జిల్లాల పునర్విభజన అనంతరం జిల్లాలో 2017 నుంచి 2024 వరకు 1200 మంది బాలురు, 197 మంది బాలికలు మొత్తం 1397 మంది బాలకార్మికులను గుర్తించి విముక్తులను చేసి వారి తల్లిదండ్రులకు అప్పగించా రు. పిల్లలను పనిలో పెట్టుకుంటున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

ప్రత్యేక బృందాల ద్వారా..

ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆపరేషన్ ముస్కాన్ స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నారు. కాజీపేట, హనుమకొండ, పరకాల, మామునూర్ డివిజన్ల పరిధిలోని పారిశ్రామిక ప్రదేశాలు, ఇటుకబట్టీలు, ప్రమాదకర ప్రదేశాలు, షాపుల్లో పనిచేసే బాలకార్మికులను గుర్తించి విముక్తులను చేయనున్నారు. ఒక్కో డివిజన్‌కు ఎస్సై, లేబర్ ఆఫీసర్, ఏఎస్సై, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, మహిళా పోలీస్ కానిస్టేబుల్, చైల్డ్‌లైన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధి కలిసి యూనిట్‌గా ఏర్పడి తనిఖీలు నిర్వహిస్తున్నారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో భిక్షాటన చేస్తున్న వారితోపాటు ఫ్యాక్టరీలు, కిరాణా షాపులు, హోటళ్లు ఇతర వ్యాపార సంస్థలో వెట్టిచాకిరీ చేస్తున్న బాలలను తనిఖీలు, దర్పణ్ యాప్ ద్వారా గుర్తిస్తున్నారు. బాలల సంక్షేమ కమిటీ ఎదుట హాజరుపరిచి తల్లిదండ్రులకు అప్పగించడంతో పాటు రిహాబిలిటేషన్ కింద షెల్టర్ వసతి కల్పించి మహాత్మా జ్యోతిబా పూలే, గురుకుల పాఠశాలలో ప్రవేశాలు కల్పించనున్నారు.

నిబంధనల విస్మరణ..

పద్దెనిమిదేళ్లలోపు బాలలను పనిలో పెట్టుకోవద్దని చట్టప్రకారం యజమానులపై చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొందరు చిన్నారులను బాలకార్మికులుగా మార్చుతున్నారు. గుర్తించిన వారిలో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉంటే సంరక్షణ కేంద్రాలకు తరలించి తల్లిదండ్రులను రప్పించి కౌన్సెలింగ్ నిర్వహించి అప్పగిస్తారు.

ఇప్పటివరకు విముక్తి కల్పించిన వారి వివరాలు

ఆపరేషన్ స్మైల్

సంవత్సరం	బాలురు	బాలికలు	మొత్తం
2017	161	16	177
2018	91	11	101
2019	63	05	068
2020	144	24	168
2021	150	28	178
2022	96	16	112
2023	39	06	045
2024	33	02	035

ఆపరేషన్ ముస్కాన్

సంవత్సరం	బాలురు	బాలికలు	మొత్తం
2017	94	16	110
2018	100	09	109
2019	187	24	211
2020	--	-	--
2021	205	23	228
2022	87	08	095
2023	38	09	047

ఈ నెల 31 వరకు ఆపరేషన్ ముస్కాన్

ఆపరేషన్ ముస్కాన్ ఈ నెల 31వ తేదీ వరకు కొనసాగుతుంది. బడికి వెళ్లాల్సిన పిల్లలు పనులకు వెళ్లే ప్రాంతాలను గుర్తిస్తున్నాం. గుర్తించిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించడంతో పాటు కొందరికి రిహాబిలిటేషన్ కింద షెల్టర్, వసతి కల్పిస్తున్నాం. అలాగే కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం. చిన్నారులను పాఠశాలల్లో చేర్పిస్తున్నాం. ఆ తర్వాత వారు ఏ రాష్ట్రానికి చెందినవారో గుర్తించి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి అప్పగిస్తున్నాం.

– కే.మధురిమ, జిల్లా సంక్షేమాధికారి, హనుమకొండ

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

ఏటా నిర్వహించే ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ ద్వారా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తున్నాం. వివిధ శాఖల సమన్వయంతో జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసి తగుచర్యలు తీసుకుంటున్నాం. హనుమకొండ, కాజీపేట, పరకాల, మామునూరు డివిజన్లలో ఆపరేషన్ ముస్కాన్ నిర్వహిస్తున్నాం. 18 ఏళ్లల్లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే సంబంధిత యజమానులపై చైల్డ్ లేబర్ ప్రొహిబిషన్ అండ్ రెగ్యులేషన్, జువెనైల్ జస్టిస్, మినిమం వేజెస్ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేస్తాం.

– ఎస్.ప్రవీణ్‌కుమార్, జిల్లా ఇన్‌చార్జి డీసీపీవో

ఉప్పల్‌లో వరినాట్లు వేస్తున్న బెంగాల్ కూలీలు

వరినాట్లు వేస్తున్న వలస కూలీలు

కమలాపూర్, జూలై 7 : మండలంలోని ఉప్పల్ గ్రామంలో బెంగాల్‌కు చెందిన వలసకూలీలు ఆదివారం వరినాట్లు వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో పదేళ్లు అధికారం చేపట్టిన కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేయడంతో వరిసాగు విస్తీర్ణం పెరిగింది. దీంతో దేశంలోని బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గడ్, బీహార్ రాష్ట్రాల్లోని కూలీలు వరినాట్లు వేసేందుకు వలస వస్తున్నారు. మండలంలోని ఉప్పల్, భీంపల్లి, కన్నూరు, గుండేడు, గూడూరు, కానిపర్తి, దేశరాజ్‌పల్లి, ఉప్పలపల్లి తదితర గ్రామాల్లో వానకాలం వరినాట్లు జోరుగా సాగు చేస్తుండటంతో వలస కూలీలకు డిమాండ్ పెరిగింది. ఎకరాకు 4వేల నుండి 45వందల తీసుకుంటున్నారు.

పెంపుడు కుక్కకు దశ దినకర్మ

కాజీపేట, జూలై 7 : కాజీపేట పట్టణం 48వ డివిజన్ పరిధిలోని దర్గా భీమ్‌నగర్ కాలనీలో పెంపుడు కుక్కకు ఆదివారం దశ దినకర్మ చేశారు. దర్గా కాజీపేటకు చెందిన గుండాల వెంకటేశ్వర్లు (పశు సంవర్ధక శాఖ ఏడీ, ఏటూరునాగారం) 14 ఏండ్లుగా ఓ కుక్కను పెంచుకుంటున్నాడు. అది ఈనెల 28న అనారోగ్యంతో మృతిచెందింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అంత్యక్రియలు నిర్వహించి, పదో రోజున దశ దినకర్మ నిర్వహించారు. కార్యక్రమంలో సింగారపు రవిప్రసాద్, రాజేశ్‌ఖన్నా, రవీందర్‌రెడ్డి, హరిప్రసాద్ పాల్గొన్నారు.

పెంపుడు కుక్కకు దశదినకర్మ నిర్వహించిన గుండాల వెంకటేశ్వర్లు

నగరంలో దొంగల హల్‌చల్

- భయాందోళనలో ప్రజలు
- పోలీసుల నిర్లక్ష్యంతోనే సమస్య తీవ్రం

నయీంనగర్, జూలై 7 : నగరంలో దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. పట్టపగలు గస్తీ నిర్వహించి అర్ధరాత్రి ఇళ్లల్లోకి చొరబడి అందినకాడికి దోచుకుంటున్నారు. ఇటీవల కాజీపేట దర్గాలో అర్ధరాత్రి మూడు ఇళ్లల్లో చొరబడి మూడు గ్యాస్ పొయ్యిలు, సిలిండర్లను ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. హనుమకొండ చౌరస్తాలోని ఓ పూల షాప్‌లో పని చేసే వ్యక్తి స్కూటీని ఫైనాన్స్‌లో కొనుగోలు చేశాడు. ఫిబ్రవరి 27న బైక్ పోతే మార్చి 14 వరకు పోలీసు స్టేషన్ చుట్టూ తిప్పించుకుని 17న పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఫిర్యాదు చేసినప్పుడే ఎంక్వైరీ చేస్తే తన బైక్ దొరికేదని చెప్పాడు. పోలీసు స్టేషన్‌లో ఉండే బీట్ ఆఫీసర్లు సరిగ్గా గస్తీ నిర్వహిస్తే ఈ సమస్య తలెత్తదని, అర్ధరాత్రి ఇళ్ల సమీపంలో తిరిగే అనుమానిత వ్యక్తులను విచారిస్తే ఈ సమస్యలు తలెత్తవని బాధితులు చెబుతున్నారు.

దర్గాలో గ్యాస్ దొంగ

హనుమకొండలో బైక్ దొంగ

హసన్‌పర్తిలో బేరసారాలు

నెల రోజుల క్రితం భార్యాభర్తలు తమ బైక్‌పై వెళ్తుంటే ఔటర్ రింగ్‌రోడ్డు సమీపంలోని ముచ్చర్ల నాగారం క్రాస్ రోడ్డు వద్ద కొందరు యువకులు వారిని కొట్టి బంగారం తీసుకెళ్లినట్లు తెలిసింది. ఇటీవల హసన్‌పర్తికి చెందిన ఓ విద్యార్థి పరకాల నుంచి వస్తున్న క్రమంలో అతడిని చిత కబాది బంగారం, సెల్‌ఫోన్ తీసుకెళ్లినట్లు సమాచారం. మరుసటి రోజు పెద్ద మనుషులు స్టేషన్‌కు చేరుకుని కేసులు కాకుండా చేసినట్లు తెలిసింది. నిత్యం దొంగతనాలు చేస్తున్న యువకులకు పోలీసులు అంటే భయం లేకుండా పోయిందని, హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌లో వారిపై దరఖాస్తు ఇచ్చినప్పుడు కఠినమైన చర్యలు తీసుకుంటే ఈ సమస్యలు రావని పలువురు ఆరోపిస్తున్నారు.

విద్యుత్ కోర్టులను వినియోగించుకోవాలి

హనుమకొండ సబర్బన్, జూలై 7 : విద్యుత్ సేవలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న కన్స్యూమర్స్ గ్రీవెన్స్ రిడ్రసల్ ఫోరం(సీజీఆర్ఎఫ్) సేవలను వినియోగించుకోవాలని చైర్మన్ వేణుగోపాలచారి సూచించారు. ఎన్పీడీసీఎల్ పరిధిలోని పలు జిల్లాల్లో ఈనెల 9 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఈ లోకల్ కోర్టుల్లో వినియోగదారులు సమస్యలను ఫిర్యాదు చేస్తే తక్షణం పరిష్కారం పొందవచ్చని చెప్పారు. సత్తుపల్లి, అశ్వారావు పేట, కురవి, ములుగు, మంథని సబ్ డివిజన్లలో ఈ లోకల్ కోర్టులు ఉంటాయని తెలిపారు.

రెవెన్యూ ఎంప్లాయీస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా మల్లయ్య

మల్లయ్య

ఐనవోలు, జూలై 7 : తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్(ట్రెంగ) జిల్లా అధ్యక్షుడిగా మరుపట్ల మల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హనుమకొండ పబ్లిక్ గార్డెడ్‌లో రాష్ట్ర అధ్యక్షుడు కొండమల్ల రవి ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. ఐనవోలు మండల ఏఆర్ఐ మరుపట్ల మల్లయ్య హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రవి, జిల్లా నాయకులకు మల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రం వద్ద ధ్వంసమైన కోడిగుడ్లు

అంగన్‌వాడీ కేంద్రం సరుకుల ధ్వంసం

పరకాల, జూలై 7 : గుర్తుతెలియని వ్యక్తులు అంగన్‌వాడీ కేంద్రంలోని సరుకులను ధ్వంసం చేసిన ఘటన మండలంలోని కామారెడ్డిపల్లి గ్రామంలో జరిగింది. అంగన్‌వాడీ టీచర్ తెలిసిన వివరాల ప్రకారం.. గ్రామంలోని 1వ అంగన్‌వాడీ సెంటర్‌ను ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నారు. శనివారం విధులు నిర్వర్తించిన టీచర్, ఆయా సాయంత్రం సెంటర్‌ను మూసి వేశారు. కాగా, కొందరు గుర్తు తెలియని వ్యక్తులు సెంటర్‌లో చొరబడి 172 గుడ్లు, 24లీటర్ల పాలను ధ్వంసం చేశారు. ఈ ఘటనపై అంగన్‌వాడీ టీచర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

స్నేహితురాలికి ఆర్థికసాయం అందజేస్తున్న తోటి స్నేహితులు

స్నేహితురాలి కుటుంబానికి ఆపన్నహస్తం

రూ.44వేల ఆర్థికసాయం చేసిన టెన్త్ క్లాస్‌మేట్స్

ఐనవోలు, జూలై 7 : మండల కేంద్రానికి చెందిన తమ స్నేహితురాలి భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, అతడి కుటుంబానికి తోటి మిత్రులు ఆపన్నహస్తం అందజేశారు. లత భర్త వెలిశోజు తిరుమలచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, 2006-07 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన మిత్రులు తలా కొంత పోగు చేసి రూ.44వేలను ఆదివారం లతకు అందజేశారు.

పట్టుకున్న గుట్కా ప్యాకెట్లను చూపిస్తున్న పోలీసులు

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

ఐనవోలు, జూలై 7 : నిషేధిత గుట్కా ప్యాకెట్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని పంథిని గ్రామంలో తమ్మ లక్ష్మీనారాయణ కిరాణా దుకాణంలో ఆదివారం పోలీసులు తనిఖీలు చేసి రూ.33,015 విలువైన గుట్కా ప్యాకెట్లు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన గుట్కాలను విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సోదాల్లో హెచ్‌కానిస్టేబుల్ సుదర్శన్‌రెడ్డి, కానిస్టేబుల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహేందర్‌రెడ్డి మృతదేహంతో ధర్నా

హసన్‌పర్తి, జూలై 7 : మండలంలోని అనంతసాగర్‌కు చెందిన బండ హహేందర్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా, మహేందర్‌రెడ్డి ఆత్మహత్య చేసుకోడానికి బండ ప్రభాకర్‌రెడ్డి ప్రధాన కారణమని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు సహా గ్రామస్తులు ఆదివారం ప్రభాకర్‌రెడ్డి ఇంటి ఎదుట ధర్నా చేపట్టారు. తన భర్త ఆత్మహత్యకు బండ ప్రభాకర్‌రెడ్డే కారణమని మహేందర్ రెడ్డి భార్య పద్మ ఆరోపించారు. తన భర్తకు ఉన్న 3ఎకరాల భూమిని బండా ప్రభాకర్‌రెడ్డి అక్రమంగా పట్టా చేసుకున్నాడని తెలిపారు. తనకు న్యాయం జరిగేంత వరకు తన భర్త మృతదేహాన్ని ఇక్కడి నుంచి తరలించేది లేదని చెప్పారు. ఘటనా స్థలానికి కాజీపేట ఏసీపీ తిరుమల్, సీఐ సురేశ్ చేరుకొని బాధిత కుటుంబ సభ్యులతో చర్చలు జరుపుతున్నారు.

ఇరువురి కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న ఏసీపీ తిరుమల్‌రావు, సీఐ

భక్తులకు చీరెల పంపిణీ

భీమదేవరపల్లి, జూలై 7 : ముత్తారంలోని త్రికూటేశ్వరాలయంలో ఆదివారం సిద్ధేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దోమకుంట్ల స్వరూప భక్తులకు చీరెలు పంపిణీ చేశారు. హనుమకొండకు చెందిన స్వరూప కుటుంబసభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక బస్వాభిషేకం, కలశపూజ, మహామృత్యుంజయ హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు చీరెలు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. పురాతన ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఇనుప వంతెన నిర్మించినట్లు తెలిపారు. ఆలయంలోని విష్ణుమూర్తి విగ్రహం దెబ్బతినగా, అదే స్థానంలో నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఆర్థికసాయం అందజేస్తానని హామీ ఇచ్చారు.



మహిళా భక్తులకు చీరెలు పంపిణీ చేస్తున్న స్వరూప

కార్యక్రమంలో కుటుంబసభ్యులు గౌరీ, సురేశ్‌కుమార్, కవిత, సంతోష్‌కుమార్, సిద్ధేశ్వర ఆలయ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఏనుగు సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మర్చిపోయిన బ్యాగు ప్రయాణికుడికి అప్పగింత

నెల్లికుదురు, జూలై 7: బస్సులో మర్చిపోయిన లగేజీ బ్యాగ్‌ను ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ తిరిగి ప్రయాణికుడి బంధువులకు అప్పగించారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రత్తిరాంతండాకు చెందిన గుగులోత్ గోపి బంధువులు తిరుపతికి వెళ్లి తిరిగి వస్తూ ఆదివారం మహబూబాబాద్‌లో రైలు దిగారు. అక్కడి నుంచి స్వగ్రామాకి వచ్చేందుకు బస్సులో ముందుగా ఒకరు బ్యాగు వేశారు. మిగతావారు బస్సు ఎక్కకపోవడంతో అతడు కూడా బ్యాగును మర్చిపోయి దిగిపోయాడు. ఆ బస్సు బయల్దేరి నెల్లికుదురుకు చేరుకున్నది. బస్సులో బ్యాగు ఉండడంతో డ్రైవర్ చీకటి వెంకటయ్య, కండక్టర్ ఎస్‌కే మధార్ ప్రత్యేక చొరవ చూపి బ్యాగు రత్తిరాంతండాకు చెందినదిగా గుర్తించి, తండాకు చెందిన గోపికి అందజేశారు. దీంతో డ్రైవర్, కండక్టర్‌ను తీసుకున్న ప్రయాణికులు అభినందించారు.

బ్యాగు అప్పగిస్తున్న బస్సు డ్రైవర్, కండక్టర్

చౌళ్లపల్లిలో బీరన్న బోనాలతో వస్తున్న మహిళలు

చౌళ్లపల్లిలో బీ